క్లుప్తంగా

ఈశ్వరయ్య సేవలు ఎనలేనివి



తహసీల్దార్ ఈశ్వరయ్య దంపతులను సన్మానిస్తున్న రెవెన్యూ సిబ్బంది

లింగాల : తహసీల్దార్ ఈశ్వరయ్య సేవలు ఎనలేనివని ఆర్డీఓ చిన్నయ్య తెలిపారు. మంగళవారం స్థానిక రాయల్ ఫంక్షన్ హాలులో తహసీల్దార్ ఈశ్వరయ్య పదవీ విరమణ పొందిన సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పదవి విరమణ పొందడం సర్వసాధారణమన్నారు. అనంతరం ఆర్డీఓ రెవెన్యూ సిబ్బందితో కలిసి తహసీల్దార్ ఈశ్వరయ్య దంపతులను సత్కరించారు. కార్యక్రమంలో ఎల్‌డీపీ రమాదేవి, డీటీ నరేంద్ర, ఆర్ఐ గంగాధర్, ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదానం



అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

కమలాపురం : దసరా మహోత్సవాల్లో భాగంగా స్థానిక అయ్యప్పస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద వైఎస్సార్ సీపీ నాయకులు అన్నదానం ఏర్పాటు చేశారు. మంగళవారం వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకులు సాయినాథ శర్మ తనయుడు మణికంఠ శర్మ భారీ ఎత్తున అన్నదానం ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా దసరా ఉత్సవాల్లో భాగంగా అయ్యప్ప గుడి వద్ద అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించి దేవీ శరన్నవ రాత్రుల్లో భాగంగా ప్రతి రోజు అమ్మవారిని వివిధ రకాల్లో అలంకరిస్తారు. అలాగే అన్నదానం చేయడం కూడా ఆనవాయితీగా వస్తోంది. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం ఏర్పాటు చేసినట్లు మణికంఠ శర్మ వివరించారు.

మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసమే వైద్య శిబిరాలు



వైద్య శిబిరంలో మాట్లాడుతున్న కమిషనర్

ఎర్రగుంట్ల : మహిళలు, పిల్లలు ఆరోగ్యం కోసం ప్రత్యేక వైద్య శిబిరాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ శేషఫణి తెలిపారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద స్వస్థ్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ వారి ఆరోగ్యాన్ని వారే పరిరక్షించుకోవాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి జ్యోత్స్న, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పారిశ్రామికవేత్త మృతి



రామ్మోహన్‌రావు(ఫైల్)

కొండాపురం : పట్టణంలోని ఆదిత్య మినరల్స్ ట్రేడర్ యజమాని గ్రంధి రామ్మోహన్‌రావు(86) మంగళవారం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కొండాపురంలో ఆదిత్య మినరల్స్ ట్రేడర్స్ కంపెని ద్వారా వందల మందికి ఉద్యోగాలు ఇచ్చి జీవనోపాధి కల్పించారన్నారు. అంత్యక్రియలు తాడిపత్రిలో నిర్వహిస్తున్నట్లు కుంటుంబ సభ్యులు తెలిపారు.

దివ్యాంగులకు గృహోపకరణాల వితరణ



గృహోపకరణాలను పంపిణీ చేస్తున్న కిరణ్‌కుమార్

పులివెందుల టౌన్ : స్థానిక ముద్దనూరు రోడ్డులో ఉన్న వికలాంగల కమ్యూనిటీ భవనంలో మంగళవారం ప్రముఖ వ్యాపారవేత్త కొర్రపాటి కిరణ్‌కుమార్ పుట్టినరోజు సందర్భంగా దివ్యాంగులకు గృహోకరణాలను వితరణగా అందజేశారు. దివ్యాంగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వికలాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు రఘునాథరెడ్డి, కార్యదర్శి వెంకటసుబ్బయ్య, సంఘ కార్యవర్గ సభ్యులు సునీల్, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మేళా

కడప అర్బన్: గ్రామీణ్ భారత్ మహోత్సవ మేళా కార్యక్రమం మంగళవారంతో ముగిసింది. గత వారం రోజులుగా కడప కళాక్షేత్రంలో నాబార్డ్ సహకారంతో దాస్ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మేళా నిర్వహించారు.

దుష్ట సంహారిణి.. మహిషాసురమర్దిని

పులివెందుల టౌన్ : దుష్ట సంహారిణి.. మహిషాసుర మర్దిని అంటూ అమ్మవారిని భక్తులు వేడుకున్నారు. పట్టణంలోని అమ్మవారి ఆలయాలలో శ్రీదేవి శరన్నవ రాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మంగళవారం అమ్మవారిశాలలో వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు మహిషాసుర మర్దిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు శ్రీనివాసులు ఆధ్వర్యంలో విశేష పూజలు జరిపించారు. అంకాలమ్మ ఆలయంలో మహిషాసురమర్దిని అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ చైర్మన్ నాగేంద్ర ప్రసాద్, ఈఓ రమణలు పర్యవేక్షించారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లె గ్రామంలోని గంగమ్మ ఆలయంలో దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీవేంకటరమణుడి ఆలయంలో స్వామివారు శ్రీమోహిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకలు వరదాచార్యులు ఉభయదారులచే ప్రత్యేక పూజలు జరిపించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.

కమలాపురంలో..

కమలాపురం : పట్టణంలో వెలసిన అమ్మవారిశాలలో శ్రీదుర్గా దేవి మహిషాసుర మర్దిని అలంకారంలో దర్శనమిచ్చి భక్తులను కనువిందు చేశారు. జూటూరు జనార్దన్ కుటుంబ సభ్యులు అలంకారానికి దాతలుగా వ్యవహరించారు. చుండూరు వినయ్ రాజ్ కుటుంబ సభ్యులు అమ్మవారికి పట్టుచీరె సమర్పించారు. ఆర్య వైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో పూజ నిర్వహించారు. రాత్రి లక్కీడిప్ ద్వారా విజేతలను ఎంపిక చేసి బహుమతులు అందజేశారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : పాతూరు చౌడేశ్వరి ఆలయంలో మంగళవారం అమ్మవారు శ్రీదుర్గాదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. అమ్మవారిని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : పట్టణంలోని శ్రీమత్ కన్యకాపరమేశ్వరిదేవి ఆలయంలో శ్రీ మహిషాసురవర్ధినిదేవి అలంకరణలో, శ్రీ ఏరువాక గంగమ్మతల్లి దేవాలయంలో శ్రీ మహిషాసురవర్ధిని దేవి అలంకరణలో, నడిపూరులో శ్రీ అంకమ్మతల్లి దేవాలయంలో శ్రీ మహిషాసురవర్ధిని దేవి అలంకరణలో అమ్మవారు దర్శినించారు.

వేములలో..

వేముల : గొల్లలగూడూరులోని శ్రీనల్లనమ్మ ఆలయంలో అమ్మవారు శ్రీదుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వేల్పుల గ్రామంలోని అంకాలమ్మ ఆలయంలో అమ్మవారు శ్రీదుర్గాదేవీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

వల్లూరులో..

వల్లూరు : శ్రీవాసవీ ఆర్య వైశ్య కల్యాణ భవనంలో వెలసిన శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీదేవి శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం రాత్రి అమ్మవారు శ్రీ మహిషాసుర మర్దిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దుర్గాష్టమి సందర్భంగా ప్రచండ రూపం ధరించిన అమ్మవారికి కూష్మాండ బలి కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారి ఎదుట చెక్కతో చేసిన (మహిషాన్ని) దున్నను వధించారు. మహిళలు దుర్గా పూజను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. దుగ్గాయపల్లెలోని శ్రీ చౌడేశ్వరీదేవి ఆలయంలో అమ్మవారు శ్రీ దుర్గామాత అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

చింతకొమ్మదిన్నెలో..

చింతకొమ్మదిన్నె : కొత్తపేట గంగమ్మతల్లి శ్రీదుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనం కల్పించారు.

ముద్దనూరులో..

ముద్దనూరు : స్థానిక శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో రాత్రి అమ్మవారు శ్రీ మహిషాసుర మర్దిని అలంకారంలో దర్శనమిచ్చారు. దుర్గాష్టమి సందర్భంగా పలుచోట్ల ఆయుధపూజ ఘనంగా నిర్వహించారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు రూరల్ : కన్యతీర్థంలో వెలసిన శ్రీ బాల త్రిపురసుందరీదేవి మహిషాసురమర్దిని అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదములు అందజేశారు.

పెండ్లిమర్రిలో..

పెండ్లిమర్రి : పొలతల క్షేత్రంలో పార్వతిదేవి అమ్మవారు దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శినమించారు. ఈఓ కృష్ణానాయక్, అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : దసరా ఉత్సవాల్లో భాగంగా మండలంలోని గడ్డంవారిపల్లెలో మంగళవారం నిర్వహించిన బోనాల ఉత్సవం వైభవంగా సాగింది. అయ్యవారిపల్లె, గడ్డంవారిపల్లె గ్రామాలకు చెందిన మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ఉత్సవం అయ్యవారిపల్లె గ్రామం నుంచి ప్రారంభమై గడ్డంవారిపల్లెలోని రామలింగేశ్వరస్వామి ఆలయం మీదుగా రాజేశ్వరీదేవి ఆలయం వరకు సాగింది. అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించారు. భక్తులు సమర్పించిన బోనాలను ఆలయ అర్చకులు భక్తులకు పంపిణీ చేశారు. తలపనూరు గంగమ్మ, కీర్తిపల్లె నల్లనమ్మ, ఉరుటూరు చౌడమ్మ, సంగమేశ్వరాలయంలో పార్వతీదేవి దుర్గాదేవిగా అనిమెల బోగాదమ్మ, మహిషాసుర మర్దిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.



వీఎన్‌పల్లె : గడ్డంవారిపల్లెలో రాజరాజేశ్వరీదేవికి బోనాలు తీసుఎళ్తున్న మహిళలు



పులివెందుల : మహిషాసురమర్దిని అలంకారంలో వాసవీకన్యకాపరమేశ్వరి



పులివెందుల : మహిషాసురమర్దిని అలంకారంలో అంకాలమ్మ అమ్మవారు



వీఎన్‌పల్లె : దుర్గాదేవిగా దర్శనమిచ్చిన తలపనూరు గంగమ్మతల్లి



సింహాద్రిపురం : శ్రీదుర్గాదేవి అలంకారంలో చౌడేశ్వరి అమ్మవారు



ఎర్రగుంట్ల : మహిషాసురమర్దినిదేవి అలంకరణలో ఏరువాక గంగమ్మతల్లి



కమలాపురం : అయ్యప్ప గుడి వద్ద చాక్లెట్ల దండ అలంకారంలో అమ్మవారు



వేముల : శ్రీదుర్గాదేవి అలంకారంలో దర్శనమిస్తున్న నల్లనమ్మ అమ్మవారు



వల్లూరు : దుగ్గాయపల్లె శ్రీ చౌడేశ్వరీదేవి దుర్గామాత అలంకారంలో అమ్మవారు



వల్లూరు : శ్రీ మహిషాసుర మర్దిని అలంకారంలో అమ్మవారు



మహిషాసుర మర్దిని అలంకారంలో దర్శనమిస్తున్న శ్రీ మత్యకన్యకాపరమేశ్వరీ దేవి



చింతకొమ్మదిన్నె : దుర్గాదేవి అలంకారంలో గంగమ్మతల్లి



ముద్దనూరు : మహిషాసురమర్దిని అలంకారంలో అమ్మవారు



జమ్మలమడుగు : కన్యతీర్థంలో మహిషాసురమర్దిని అలంకరణలో బాలా త్రిపుర సుందరీదేవి



పెండ్లిమర్రి : పొలతలలో దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు

రాష్ట్ర 3వ మహాసభలు జయప్రదం చేయండి

వేంపల్లె : మధ్యాహ్నం భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ కె.సి.బాదుల్లా పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని స్థానిక ఉర్దూ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర మహాసభకు సంబంధించిన కరపత్రాలను ఆయన విడుదల చేసి మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10వేల వేతనం అందిస్తామని చెప్పిన సీఎం చంద్రబాబు ఆ హామీని గాలికి వదిలేశారన్నారు.

విజయవాడలోని దాసరి భవన్‌లో అక్టోబర్ 11, 12వ తేదీలలో నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 86వేల మంది పేద మహిళా కార్మికులు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్నారని, ప్రభుత్వాలు మారుతున్నాయని పథకాల పేరు మారుస్తున్నా.. కార్మికుల బతుకులు మారడం లేదన్నారు. ఈ విషయంపై రాష్ట్ర మహాసభల్లో భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని ప్రభుత్వాల అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలకు నిరసన పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏపీ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రియాజ్ గౌసియా, మున్ని, తదితరులు పాల్గొన్నారు.



మహాసభ కరపత్రాలను విడుదల చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

గంగాధరకు పీహెచ్‌డీ ప్రదానం



గంగాధర

వేంపల్లె : స్థానిక వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర అధ్యాపకుడిగా పనిచేస్తున్న బాలకొండ గంగాధరకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ మంగళవారం చరిత్రశాఖలో డాక్టరేట్ పట్టాను ప్రదానం చేశారు. ఆయన ×ఆంధ్రప్రదేశ్ ప్రముఖులు–సర్వేపల్లి రాధాకృష్ణన్, వరాహగిరి వెంకటగిరి, నీలం సంజీవరెడ్డిలపై విమర్శనాత్మక విశ్లేషణ× అనే అంశంపై ప్రొఫెసర్ సుధారాణి పర్యవేక్షణలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. దీనికిగానూ బాలకొండ గంగాధర పీహెచ్‌డీ పట్టాను అందుకున్నారు. బాలకొండ గంగాధర్ 2014లో ఉత్తమ అధ్యాపక అవార్డు, 2015లో మహారాష్ట్ర నుంచి గ్లోబెల్ రోల్ మోడల్ అవార్డు, 2024లో సీఎం చంద్రబాబు చేతులమీదుగా ఏపీ టూరిజం ఎక్స్‌లెన్స్ ఇన్ రైటింగ్ అవార్డులను అందుకున్నారు.

భక్తిశ్రద్ధలతో బతుకమ్మ వేడుకలు



పూలతో ఏర్పాటు చేసిన బతుకమ్మ వద్ద మహిళలు

లింగాల : గ్రామంలోని రామాలయం వద్ద సోమవారం రాత్రి మహిళలు పెద్ద సంఖ్యలో బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు. గ్రామంలోని రామాలయం వద్ద వివిధ రకాల పూలతో బతుకమ్మను ఏర్పాటు చేసి మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం కోలాటలు వేస్తూ బతుకమ్మ పాటలను పాడుకుంటూ కోలాటాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు ప్రసాదాలను పంపిణీ చేశారు. గ్రామంలో పంటలు బాగా పండాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ బతుకమ్మ వేడుకలు నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు.

కార్యకర్తల శ్రేయస్సే ధ్యేయంగా డిజిటల్ బుక్

వల్లూరు(చెన్నూరు) : వైఎస్‌ఆర్‌సీపీ కార్యకర్తల శ్రేయస్సే ప్రధాన ధ్యేయంగా పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డిజిటల్ బుక్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారని కమలాపురం నియోజకవర్గ వైఎస్‌ఆర్‌సీపీ ఇన్‌చార్జి నరేన్ రామాంజులురెడ్డి అన్నారు. చెన్నూరులో మంగళవారం పార్టీ ముఖ్య నేతలతో కలిసి డిజిటల్ బుక్ క్యూ ఆర్ కోడ్ పోస్టర్లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. అనేక అబద్దాలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పాలనలో అన్ని విధాలుగా విఫలమైందన్నారు. డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరతీస్తూ వైఎస్‌ఆర్ సీపీ నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తోందన్నారు. వైఎస్‌ఆర్‌సీపీ నేతలు, కార్యకర్తలు డిజిటల్ బుక్ యాప్‌లో వివరాలను నమోదు చేస్తే, మన పార్టీ అధికారంలోకి రాగానే పడ్డ ఇబ్బందులకు సంభందించి వడ్డీతో సహా తిరిగి ఇవ్వడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్‌రెడ్డి, ఎంపీపీ సురేష్‌యాదవ్, పార్టీ ముఖ్య నేతలు ముదిరెడ్డి దిలీప్‌రెడ్డి, భాగ్యమ్మ, నిరంజన్ రెడ్డి, అత్రత్, నిత్య పూజయ్య, శివ యాదవ్, శ్రీనివాస రాజు తదితరులు పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నెలో..

చింతకొమ్మదిన్నె : అన్యాయాలపై డిజిటల్ బుక్‌లో ఫిర్యాదు నమోదు చేసే విధంగా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో డిజిటల్ బుక్ రూపొందించారని వైఎస్సార్ సీపీ కమలాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి నరేన్ రామాంజనేయ రెడ్డి అన్నారు. మంగళవారం పార్టీ జిల్లా కార్యాలయంలో మండల నాయకులతో కలిసి ఆయన డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్ల ఆవిష్కరణ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో కడప నగర డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, మండల కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : పార్టీకి పట్టుకొమ్మలు కార్యకర్తలేనని కమలాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి నరేన్ రామాంజులురెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో కలసి ఆయన డిజిటల్ యాప్ క్యూర్ ఆర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. పార్టీ కార్యకర్తలను కూటమి ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తోందని వారి ఇబ్బందులను తెలియజేయడం కోసమే డిజిటల్ బుక్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రఘునాథరెడ్డి, మాజీ మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాపురెడ్డి, సీనియర్ నాయకుడు వెంకటరామిరెడ్డి, వాసుదేవరెడ్డి, గోపాల్‌రెడ్డి, సర్పంచులు నరేష్‌రెడ్డి, వెంకటరెడ్డి, సౌజన్య కుమార్‌రెడ్డి, నాయకులు ప్రతాప్ యాదవ్, గంగిరెడ్డి, చంద్రఓబుల్‌రెడ్డి, శ్రీనివాసుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెండ్లిమర్రిలో..

పెండ్లిమర్రి : కూటమి ప్రభుత్వ అగడాలతో ఇబ్బందులు పడుతున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులకు భరోసా ఇచ్చేందుకు డిజిటల్ బుక్‌ను మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రుపొందించాడని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పి.నరేన్ రామాంజులురెడ్డి తెలిపారు. పెండ్లిమర్రిలో మంగళవారం వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రమణారెడ్డి, పార్టీ నాయకులతో కలిసి ఆయన డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, మండల కన్వీనర్ రమణారెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, మాజీ పొలతల చైర్మన్ నాగమల్లారెడ్డి, మాజీ ఆగ్రో కార్పొరేషన్ చైర్మన్ చావలి శివ, మండల బూత్ కన్వీనర్ అమర్‌నాథ్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు శివ పురుషోత్తంరెడ్డి, సర్పంచ్ నాగమల్లారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రఘునాథ్‌రెడ్డి, వీరారెడ్డి, కడప నగర ఈస్ట్ జోన్ అధ్యక్షుడు రామమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.



డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నియోజకవర్గ వైఎస్‌ఆర్‌సీపీ ఇన్‌చార్జి రామాంజులురెడ్డి

కొనుగోలు శక్తిని పెంచాలనే జీఎస్టీ తగ్గింపు

జమ్మలమడుగు : నిరుపేద, సామాన్య, మధ్యతరగతి ప్రజల్లో కొనుగోలు శక్తి పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని తగ్గించిందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని మార్కెట్ వీధిలోని దుకాణాల్లో నిర్వహించిన జీఎస్టీపై అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలోమార్కెట్‌యార్డు చైర్మన్ నాగేశ్వరరెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీల్లో రాణించాలి



దుకాణంలో వస్తువులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

కమలాపురం : క్రీడలతోనే దేశానికి మంచి పేరు ప్రతిష్ఠలు వస్తాయని, జాతీయస్థాయి పోటీల్లో సైతం రాణించి మన ఊరికి, జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకు రావాలని ఎమ్మెల్యే చైతన్యరెడ్డి తెలిపారు. కమలాపురం పట్టణం దర్గా వీధికి చెందిన 9వ తరగతి విద్యార్థి షేక్ సూఫియాన్ ఇటీవల గుంటూరులో జరిగిన రాష్ట్ర స్థాయి జావెలిన్ త్రో పోటీల్లో పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచి నేషనల్ పోటీలకు ఎంపికయ్యాడు.